పత్రికాప్రకటన కాకినాడ, అక్టోబర్ 30, 2018.

## రబీ పంటకు రైతులను సిద్ధం చేయాలి.
## రబీ సీజన్‌కు డిశంబర్ 1 నుండి సాగు నీరు విడుదల

– జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా.

జిల్లాలో రబీ సీజన్‌కు డిశంబర్ మొదటి వారంలోనే సాగు పనులు మొదలు పెట్టేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలక్టరు కార్తికేయ మిశ్రా వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేటులో ప్రాధమిక రంగంలోని వ్యవసాయ అనుబంధ శాఖల పని తీరు పై జరిగిన సమీక్షా సమావేశంలో కలక్టరు మాట్లాడుతూ డిసెంబరు 1వ తేదీ నుండి రబీ సీజన్‌కు సాగునీరు విడుదల చేయడం జరుగుతుందని ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించి పంటలను తొందరగా వేసేలా చూడాలన్నారు. జిల్లాలో ప్రధాన మంత్రి ఫసలీ యోజన బీమా పథకం ద్వారా రైతులందరికీ బీమా కల్పించాలని కలక్టర్ సూచించారు. వ్యవసాయ యాంత్రీకరణ మరియు పంట రుణాల పంపిణీ వేగవంతం చేయాలని కూడా కలక్టరు సూచించారు. జిల్లాలో నిర్దేశించిన ఎనిమిది వేల హెక్టార్లలో నిర్దేశించిన మైక్రో ఇరిగేషన్ ప్రోజెక్ట్ పనులు నవంబర్ నెలాఖరుకు పూర్తి అవ్వాలని కలక్టరు సూచించారు. ఉద్యాన వన విభాగం ద్వారా పోలీ హౌస్‌లు , ప్యాక్ హౌస్‌లు నిర్మాణాలు పూర్తి చేయాలని, అరటి, మామిడి పండ్ల నిల్వ కోసం కోల్డ్ చైన్ నిర్వహణ, మామిడితాండ్రి పనులకు సోలార్ డ్రైయర్లు, వంటి పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పంపిణి చేయనున్న 4,700 పాడి గేదెల యూనిట్లు లబ్దిదారులకు అందజేయడానికి సత్వర చర్యలు చేపట్టాలన్నారు. పాడి గేదల పంపణీ కోసం రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన నిబంధనలకు అనువుగా ఈ యూనిట్లు పంపిణీ జరగాలని ఈ మేరకు బ్యాంకర్ల సమన్వయంతో యూనిట్ల గ్రౌండింగ్ జరగాలన్నారు. జిల్లాలో చేపట్టే గోకులంలను ఈ యూనిట్ల లబ్దిదారులతో అనుసంధానం చేసి ఆ ప్రాంతాల్లో గోకులంల నిర్మాణాలు చేపట్టాలన్నారు. అదే విధంగా పశువుల్లో ఎలిక పాముల నిర్మూలన, కృత్రిమ గర్భోత్పత్తి విధానాలు ప్రోత్సహించాలన్నారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి కులాలకు జివనోపాధులు కల్పించే యూనిట్లను లక్ష్యాల మేరకు చేపట్టాలని కలక్టరు సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కూడా కలక్టరు సూచించారు. ఈ సమావేశంలో పట్టు పరిశ్రమ ఆత్మా శాఖల పనితీరును కూడా కలక్టరు సమీక్షించారు.

ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, వ్యవసాయ శాఖ జేడి కెఎస్‌వి ప్రసాద్, పశుసంవర్ధక శాఖ జేడి ఎన్‌టి శ్రీనివాసరావు, మత్స్యశాఖ జేడి జయరావు, ఇరిగేషన్ శాఖ ఎస్ఇ ఎన్.కృష్ణారావు, ఆత్మా పిడీ పద్మజ, మైక్రోఇరిగేషన్ శాఖ పిడీ రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )